# ఫెంగ్ షుయి



## యజమాని ఫొటో దక్షిణ దిశలో ఉంచండి

ఇంటికయినా, ఆఫీసుకయినా యజమాని (ఓనర్) ముఖ్యమయిన వ్యక్తి. యజమాని బాగున్నాడంటే ఆ ఇల్లు లేదా ఆఫీసు కూడా బాగుంటుంది. మొదట మీ యజమానిది ఒక అందమైన ఫొటోను ఎంపిక చేసుకోండి. దానిని ఎరుపు రంగు అంచున్న ఫ్రేములో బిగించండి. ఈ ఫొటోను ఆఫీసులో దక్షిణ దిశలో ఉన్న గోడకు తగిలించండి. ఇలా చేయడం వలన ఆ యజమాని పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆఫీసు వ్యవహారాలూ బాగుంటాయి. కొన్ని కంపెనీలు కొన్ని రకాల ఉత్పత్తులను తయారు చేస్తుంటాయి. వస్తువులలో నాణ్యత ఉండాలన్న సంగతి అందరికీ తెలిసిందే! నాణ్యత ఉన్నా ఒక్కోసారి అనుకున్నంత బాగా అమ్మకాలుండవు. ఈ ఉత్పత్తులకు పేరు ప్రఖ్యాతులు పెరగాలంటే కూడా ఫెంగ్‌షుయిలో ఓ చిట్కా ఉంది. ఆ కంపెనీ తయారు చేసే వస్తువుల బ్రాండు పేరు గులాబీ రంగు లేదా లేత ఆకుపచ్చ రంగు కాగితం మీద, ఎర్రని అక్షరాల్లో రాయాలి. దీనిని ఆఫీసులోని దక్షిణ దిశలో గోడకు తగిలించాలి. ఇలా చేయడం వలన ఆ కంపెనీ ఉత్పత్తులకు మంచి పేరు, ప్రతిష్ఠలు వస్తాయి.

ప్రత్యేకించి దక్షిణ దిశలోనే యజమాని ఫొటోను ఏర్పాటు చేయాలనేదానికి కూడా కారణం ఉంది. దక్షిణ దిశ మూలతత్వం అగ్ని. ఈ దిశ 'పేరు ప్రతిష్ఠలకు' చిహ్నం. ఎరుపు రంగు అగ్నికి, చైతన్యానికి చిహ్నం. అందువలన దక్షిణ దిశలో యజమాని ఫొటోను, తమ ఉత్పత్తుల పేర్లున్న ఫొటోలను ఏర్పాటు చేసుకోవడం వలన మంచి ఫలితాలు లభిస్తాయి.

*

వారం వారం 'ఫెంగ్ షుయి' మీకోసం

# 'సరసి' కత

వైశంపాయనుడిని అర్జంటుగా ఇంటికి రమ్మని బాస్ పిలిస్తే వెళ్లాడు. బ్రేక్‌ఫాస్టు చేస్తున్న బాస్ పక్కనే గుర్రమంత సైజులో ఉన్న కుక్క వైశంపాయనుడి కేసి చూసింది. కంటి చూపుతోనే చంపేస్తుందేమోనని వణికిపోయాడు వైశంపాయనుడు.

"ఫరవాలేదు రావోయ్. మా స్నూపీ బంధువుల్ని, స్నేహితుల్నీ ఏమీ అనదు. ఒకసారి నువ్వు కావలసిన వాడివని తెలిస్తే అసలు దాని ప్రేమకి తట్టుకోలేవు" అన్నాడు బాస్.

తర్వాత, వైశంపాయనుడికి కూడా టిఫిన్ వడ్డించాడు బాసు. తింటున్నంత సేపూ అతడి పక్కనే కూర్చుని ఆపేక్షగా చూసింది స్నూపీ. మంచినీళ్ల గ్లాసు, చెట్నీ గిన్నీ అతడి దగ్గరకు జరిపింది. తోకతో విసిరింది. మూతితో నాకింది. మరో ఇడ్లెను వడ్డించమని



## బంధుప్రేమ

బాసుకు సౌండు చేసి, వేయించింది. దాని ప్రేమకి కరిగిపోయాడు వైశంపాయనుడు.

బాస్ ఇచ్చిన ఫైలు తీసుకుని వెడుతున్నాడు వైశంపాయనుడు. అంతే! భయంకరంగా ఒక్క అరుపు అరిచి, మీదికి దూకి అతడి కాలుపట్టుకుని నవిలేసింది. మొసలి గజేంద్రుణ్ణి కూడా అంతగట్టిగా పట్టుకోలేదేమో. వెర్రి కేకొకటి పెట్టి విలవిల్లాడిపోయాడు వైశంపాయనుడు.

"డోంట్ బీ క్రేజీ. అంకుల్ని అలా పట్టుకోవచ్చా. తప్పు కదూ. మళ్లీ వస్తార్లే. కంబేక్" అన్నాడు బాసు చాల క్యాజువల్‌గా. "నే చెప్పలా? ఇంటికొచ్చిన వాళ్లు వెళ్లిపోవడం దానికిష్టం వుండదు. బంధుప్రేమ" అంటూ దాన్ని ప్రేమగా నిమిరేడు బాసు.

గజం లోతు దిగిన దాని పళ్ల గుర్తుల్ని ఏడుస్తూ నిమురుకున్నాడు వైశంపాయనుడు.

*